కొమురవెల్లి పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన ఎసిపి.సదానందం



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,కొమురవెల్లి, జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం. కొమురవెల్లి పట్టణ కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ను,వార్షిక తనిఖీలో భాగంగా హుస్నాబాద్ ఏసిపి.సదానందం,తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణ మొత్తం పరిశీలించి, స్టేషన్‌లోని అన్ని విభాగాలను తనిఖీ చేశారు.సిబ్బంది పనితీరు,రికార్డులు, కేసు ప్రాపర్టీ,స్టేషన్ ఆవరణలో ఉన్న కేసు సంబంధిత వాహనాలను పరిశీలించారు.అదేవిధంగా,పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో గౌరవప్రదంగా, మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు.కొమురవెల్లి పోలీస్ స్టేషన్‌లో నిర్వహిస్తున్న సబర్ క్రైమ్,రిసెప్షన్,కోర్టు డ్యూటీ,సీసీటీఎన్ఎస్,తదితర విభాగాల పనితీరును సమీక్షించి,సంబంధిత సిబ్బందికి అవసరమైన సూచనలు అందజేశారు.అలాగే, పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగే ఆర్థిక నేరాలు,దొంగతనాలు మరియు ఇతర నేరాల దర్యాప్తు విషయంలో కొమురవెల్లి ఎస్ఐ మహేష్ కి మరియు పోలీస్ స్టేషన్ సిబ్బందికి పలు సూచనలు చేసి,దర్యాప్తును నిష్పాక్షికంగా,వేగవంతంగా నిర్వహించాలని ఆదేశించారు.ఈ వార్షిక తనిఖీలో చేర్యాల సీఐ రమేష్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వద్దిరెడ్డిగూడెంలో ఘనంగా ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం

హాజరైన గుర్రంపోడు కాంగ్రెస్ మండల నాయకులు



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక నవంబర్ 4 గుర్రంపోడు:పేదల సొంతింటి కల సాకారం చేయడమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. నల్లగొండ జిల్లా గుర్రంపోడు గ్రామపంచాయతీ పరిధిలోని వద్దిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన లబ్ధిదారులు ఇస్లావత్ కోటి నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి గుర్రంపోడు మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, నియోజకవర్గ నాయకులు పెద్ద సంఖ్యలో విచ్చేశారు.ఈ సందర్భంగా నూతన గృహాన్ని కాంగ్రెస్ నాయకులు రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ, నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సొంతింటి కల నెరవేరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. లబ్ధిదారుడు ఇస్లావత్ కోటి కుటుంబ సభ్యులకు నాయకులు ఈ సందర్భంగా ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ గృహప్రవేశ మహోత్సవంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు తగుళ్ల సర్వయ్య, జాల చిన్న సత్తయ్య, మండల ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ మేడి వెంకన్న, నాగార్జున సాగర్ నియోజకవర్గ యూత్ జనరల్ సెక్రెటరీ కమతం జగదీశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కూన్ రెడ్డి లక్మా రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.వీరితో పాటు యూత్ కాంగ్రెస్ నాయకులు చందా కరుణాకర్ రెడ్డి, చందా నాగేందర్ రెడ్డి, చందా రాం రెడ్డి, స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, వార్డు సభ్యులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

లక్ష్మణ్ గౌడ్ మృతికి కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత వహించాలి!



-పొంగులేటి ఉద్యమకారుల త్యాగాల గురించి మాట్లాడటం దయ్యాలు వేదాలు వల్లించినట్లుంది!

-సాగునీరు, విద్యుత్ అందక పంట ఎండిపోవడంతో ఆర్థిక ఇబ్బం దులు, మనోవేదనకు గురై రైతు మృతి

-కలెక్టర్ వేధింపులు, భూభారతి పేరుతో రైతు కుటుంబాన్ని అవమానించడం దారుణం

-రైతు మృతికి బాధ్యులైన కలెక్టర్‌పై తక్షణమే చర్యలు తీసుకోవాలి

-బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించడంతో పాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి

-కేసీఆర్,ఆయన కుటుంబంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు

-జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి

మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,జనగామ నియోజకవర్గం :జనగామ నియోజకవర్గం.లక్ష్మణ్ గౌడ్ మృతికి కాంగ్రెస్ ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి,డిమాండ్ చేశారు.జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామానికి చెందిన లక్ష్మణ్ గౌడ్ అనే రైతు తనకు చెందిన నాలుగు ఎకరాలతో పాటు మరో ఆరు ఎకరాల భూమిని కౌలుకు తీసుకుని సాగు చేస్తున్నాడు. సరైన సాగునీరు అందకపోవడంతో పంట ఎండిపోయింది. విద్యుత్ సరఫరా కూడా సక్రమంగా లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.పంట చేతికి రాకపోవడం,ఆర్థిక ఇబ్బందులు,తీవ్ర మనోవేదనతో ఆ రైతు మృతి చెందడం బాధాకరం రైతు మృతికి ప్రభుత్వం బాధ్యత వహించి బాధిత కుటుం బాన్ని ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.సదరు రైతుకు ఉన్న చిన్నపాటి సైడ్ వ్యాపారమైన జేసీబీ విషయంలో కూడా కలెక్టర్ కేసులు నమోదు చేసి,చివరికి దాన్ని అమ్ముకునే విధంగా వేధించారు. జనగామ జిల్లాలో భవన నిర్మాణాలకు సంబంధించిన చిన్నచిన్న వ్యాపారాలు చేసుకుంటున్న అనేక మంది దగ్గర నుంచి కోట్ల రూపాయలు వసూలు చేయడం దారుణం.వారి వాహనాలు సీజ్ కావ డం,ఆర్థికంగా ఇబ్బందులు పడటం, చివరికి వ్యాపారాలు మానుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.చివరికి ప్రాణాలు తీసుకునే పరిస్థితులకు కలెక్టర్ తీరు కారణమవుతోంది. చిరు వ్యాపారుల దగ్గర కోట్ల రూపాయ లు వసూలు చేశామని గొప్పలు చెప్పుకుంటున్నారు.లక్ష్మణ్ గౌడ్ జేసీబీని అమ్ముకోవడం,తద్వారా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవడం వెనుక కూడా కలెక్టర్ వేధింపులే కారణం.వందల ఏళ్లుగా ఆ కుటుంబానికి ఉన్న భూమిని ఆన్‌లైన్‌లో నమోదు చేయకుండా, భూభారతి పేరుతో ఇబ్బందులకు గురిచేస్తూ కుటుంబా న్ని అవమానించారు. రైతు కుటుంబానికి న్యాయం చేయాల్సిన కలెక్టర్ వారిని మరింత మానసిక క్షోభకు గురిచేయడం దారుణం.ఈ ఘటనకు బాధ్యులు కలెక్టర్‌పై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఇదే సమయంలో తెలంగాణ ఉద్యమం, ఉద్యమకారుల త్యాగాల గురించి రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడటం దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉంది. అసలు తెలంగాణ అనే పదాన్నే వ్యతిరేకించిన వ్యక్తి, తెలంగాణ ఉద్యమానికి పచ్చి వ్యతిరేకిగా ఉన్న వ్యక్తి నేడు ఉద్యమకారుల త్యాగాల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉంది. ఆయన ఎవరి మద్దతుతో,ఏ డబ్బులతో గెలిచారో ప్రజలందరికీ తెలుసు.ఈ రాష్ట్రంలో,హైదరాబాద్ నగరంలో అత్యంత ఎక్కువ భూమిని నేడు అక్రమంగా సంపాదించుకుని దేశంలోనే అత్యంత పెద్ద భూ బకాసురుడిగా ఉన్న పొంగులేటి,కేసీఆర్‌పై వ్యాఖ్యలు చేయడం సూర్యుడిపై ఉమ్మివేసిన చందంగా ఉంది.ఉద్యమకారుల కుటుంబా లపై నిజంగా ప్రేమ,చిత్తశుద్ధి ఉంటే మొసలి కన్నీరు కార్చడం మానుకుని ఆ కుటుంబాలను ఆదుకోవాలి.తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన అమరుల కుటుంబా లకు గతంలో కేసీఆర్ ప్రభుత్వం అందించిన విధంగానే కాంగ్రెస్ ప్రభు త్వం కూడా ఉద్యోగాలు,ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు.అవసరమైన చోట ఇళ్లు నిర్మించి ఇవ్వాలి.ఉద్యమ కారుల త్యాగాల గురించి మాట్లాడే ముందు వారి కుటుంబాలకు ఏం చేస్తున్నారో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు.అలాగే కేసీఆర్‌పై,కేసీఆర్ కుటుంబంపై నీచమైన,అనుచితమైన వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని పల్లా రాజేశ్వర్ రెడ్డి,హెచ్చరించారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ చేసిన పోరాటం,ఉద్యమకారుల త్యాగాలను తక్కువ చేసి మాట్లాడే ప్రయత్నాలను ప్రజలు సహించరని పేర్కొన్నారు.

తైక్వాండోలో అదరగొట్టిన లాల్ లక్ష్మీపురం ముద్దుబిడ్డ

స్టేట్‌కు ఎంపికై గ్రామానికి గర్వకారణం...



మనప్రజాప్రతినిధి // నేరేడుచర్ల:క్రీడారంగంలో ఆడపిల్లలు సైతం అద్భుతాలు సృష్టించగలరని నిరూపిస్తూ లాల్ లక్ష్మీపురం గ్రామానికి చెందిన గంజాయి లక్ష్మీ ప్రసన్న తన ప్రతిభతో ప్రత్యేక గుర్తింపు సాధించింది. తైక్వాండో క్రీడలో అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికై గ్రామానికి గర్వకారణంగా నిలిచింది.సిద్దిపేటలోని శ్రీవాణి స్కూల్‌లో ఆరవ తరగతి చదువుతున్న లక్ష్మీ ప్రసన్న ఈ ఘనత సాధించడం విశేషం. చదువుతో పాటు క్రీడల్లోనూ రాణిస్తూ చిన్న వయసులోనే రాష్ట్రస్థాయి





ఎంపిక సాధించడం ఆమె పట్టుదలకు, కృషికి నిదర్శనం.ఆడపిల్లలు ఎందులోనూ తక్కువ కాదని.. సంకల్పం ఉంటే సాధించలేనిది ఏదీ లేదని లక్ష్మీ ప్రసన్న నిరూపించింది. ఆమె సాధించిన ఈ విజయం లాల్ లక్ష్మీపురం గ్రామానికే కాదు, నేటి యువతకు కూడా స్ఫూర్తిదాయకం.గ్రామీణ ప్రాంతాల నుంచి కూడా ప్రతిభావంతులైన క్రీడాకారులు వెలుగులోకి వస్తున్నారనడానికి లక్ష్మీ ప్రసన్న విజయం నిదర్శనం. ఆమె మరిన్ని విజయాలు సాధించి రాష్ట్రస్థాయి నుంచి జాతీయస్థాయికి ఎదగాలని గ్రామ ప్రజలు, విద్యాభిమానులు ఆకాంక్షిస్తున్నారు.లాల్ లక్ష్మీపురం పేరు క్రీడారంగంలో మరింత మారుమోగించాలని, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని గ్రామస్తులు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నారు.

బెడ్రూమ్ ఇండ్ల నిర్మాణ పనుల్లో ఏమైనా చిన్న చిన్న లోపాలు ఉన్నా వెంటనే రెక్టిపై చేయాలి



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక సూర్యాపేట జిల్లా:సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. ఇండ్ల సముదాయాల్లో మిగిలిపోయిన పనులను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. హుజుర్ నగర్ రామస్వామి గుట్ట వద్ద నిర్మిస్తున్న మోడల్ కాలనీ ఇండ్లను ఎస్పీ కే నరసింహతో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల మంత్రి ఆదేశాల మేరకు హౌసింగ్ యూనిట్లలోని ప్రతీ బ్లాక్‌ను కలెక్టర్ ప్రత్యక్షంగా బుధవారం పరిశీలించారు. ఇండ్లలో ఉన్న చిన్న చిన్న లోపాలను గుర్తించి, ఆ లోపాలను వెంటనే సరిదిద్దాలని సంబంధిత కాంట్రాక్టర్లు, అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఇండ్లతో పాటు డ్రైనేజీ, తాగునీరు, రోడ్లు వంటి మౌలిక వసతుల కల్పన పనులను వేగవంతం చేయాలని సూచించారు.కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు, మున్సిపల్ కమీషనర్ శ్రీకాంత్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నామకరణ మహోత్సవంలో పాల్గొన్న జనగామ మున్సిపల్ చైర్మన్ కడకంచి బాలమణి శ్రీనివాస్



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం.జనగామ పట్టణం ఇరవై మూడవ వార్డుకు చెందిన కాంగ్రెస్ నాయకుడు బాల్దే సువర్ణ-మల్లేష్,మనుమడి నామకరణ మహోత్సవ కార్యక్రమానికి జనగామ మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి కడకంచి బాలమణి శ్రీనివాస్, హాజరయ్యారు.ఈ సందర్భంగా చిన్నారిని ఆప్యాయంగా ఆశీర్వదించి,నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.చిన్నారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని,కుటుంబ సభ్యులకు శు భాకాంక్షలు తెలియజేశారు.